జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, జనవరి 2, 2026 పేజీలు: 6







# అభివృద్ధికి కొత్త దిశ

-పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం
-వీధి దీపాల కోసం 25 లక్షలు -బండయ్య గుట్ట వెంకటేశ్వర స్వామి
-దేవాలయానికి 1.30 కోట్లు -బస్సు డిపో దారిలో ఉన్న రామాలయం
-దేవాలయానికి 2.37 కోట్లు-ఈదమ్మ దేవాలయానికి 74 లక్షలు
-పీర్ల చావిడి ఖాదర్ బాషా దర్గాకు పనులకు 1.50 కోట్లు
-హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి 1.15 కోట్లు
-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి 1.50 కోట్లు
-మల్టీకల్చర్ ఆటోరియం నిర్మాణానికి 1.50 కోట్లు- మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ జనవరి 1 ప్రజా జ్యోతి
మున్సిపాలిటీ పరిధిలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించారుపట్టణంలో రూ.3 కోట్లతో నిర్మించనున్న డా.బి.ఆర్. అంబేద్కర్ కళాభవనం (మల్టీకల్చరల్ ఆడిటోరియం)కు మంత్రి భూమిపూజ చేశారు.అలాగే రూ.74 లక్షలతో ఎల్లూరు చివరలో ఉన్న ఈదమ్మ ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించారు
బండాయ గుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయం (రూ. 1.30 కోట్లు) రామాలయం (రూ. 2.37 కోట్లు) పనులను పరిశీలించి నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మినీ స్టేడియం అభివృద్ధికి అదనంగా రూ.2 కోట్లతో లాన్, ల్యాండ్‌స్కేప్ కిడ్స్ ప్లే ఏరియా వాకర్స్ ట్రాక్ స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ బాలికల ఉన్నత పాఠశాల గాంధీ పాఠశాలల్లో డిజిటల్ సైన్స్

-మిగతా 2లో..

## జాతీయ రోడ్డు భద్రత

# మాసోత్సవాలు

**2026 వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. వినీత్**




2 లో

## జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలను

# నిర్వహించాలి

- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొనాలి
-జనవరి 1 నుంచి రహదారి భద్రతా మాసోత్సవాలు
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

2 లో




## కృష్ణానది సముద్రంలో

# యువకుడు గల్లంతు

గల్లంతయిన అశోక్ వెతుకుతున్న స్నేహితులు గ్రామస్తులు



2 లో

## చిన్నారుల సంక్షేమం

## పట్ల సమష్టి బాధ్యత

# అవసరం

- పండ్లు, నోట్‌బుక్స్, బ్లాంకెట్ల పంపిణీ
- బాలసదనం, సన్నిధి ఆశ్రమం, దివ్యాంగ పిల్లలతో నూతన సంవత్సరం వేడుకల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

4 లో



## జాతీయ రోడ్డు భద్రత
# మాసోత్సవాలు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 1 (ప్రజా జ్యోతి)**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు %--% 2026 సందరరేగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు ఎస్పీ (%ణూ=) వీణ% రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య లు డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (%ఋూ%) శ్రీమతి మేగా గాంధీ తో కలిసి జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు (01.01.2026 నుండి 31.01.2026 వరకు) నిర్వహణలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా జిల్లా పోలీసు శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు కలిసి నెల రోజుల పాటు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలువాహనదారులకు సలహాలు, సూచనలు విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన వంటివి విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.
ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అంతకు ముందు %ఋూ% మేడమ్ మెగా గాంధీ నూతన సంవత్సరం సందరరేగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని పూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కొత్త దిశ




ల్యాబ్‌లు కొత్త భవనాలు టాయిలెట్స్ క్రీడా ప్రాంగణాలు అదనపు తరగతి గదులు మరియు విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని చెప్పారు అనంతరం అక్కడి నుండిచుక్కాయపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులను పరిశీలించిన మంత్రి అంబేద్కర్ గాంధీ జగ్జీవన్ రాం పూలే జంక్షన్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు అనంతరంఏరియా ఆసుపత్రి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు వీధి దీపాల కోసం రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారుతాగునీటి కోసం ఆరు ఆర్ఓ ప్లాంట్లు మొబైల్ బయో టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పీర్ల చావిడి ఖాదర్ పాషా దర్గా అభివ ృద్ధి పనులకు అలాగే రూ.1.15 కోట్లతో కబరస్థాన్ రూ.1.15 కోట్లతో హిందూ శ్మశాన వాటిక నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు
కొల్లాపూర్‌ను సమగ్రంగా అభివ ృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

### పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎల్ మోబిన్



**కొల్లాపూర్ జనవరి 1 ప్రజా జ్యోతి**
గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారని కరోనా సమయంలో వాళ్ల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తడి పొడి చెత్తను ఎప్పటికప్పుడు సేకరిస్తూ డ్రైనేజ్ మురికి కాలువలలో ఉన్న మురికి చెత్తను ఎత్తివేస్తూ గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న మన గ్రామ కార్మికులను గౌరవించుకోవాలని ఉద్దేశంతో మాజీ సర్పంచ్ సువర?మ్మ రామన్ గౌడ్ ల సహకారంతో అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందరం కలిసి బుధవారం రోజు కార్మికులకు సన్మానం అలాగే మంత్రి జూపల్లి క ృషా?రావు ఆధ్వర్యంలో పెంట్లవెల్లి గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకుంటామని అన్నారు. అనంతరం గ్రామ యువ నాయకుడు ఎల్ మోబిన్ తన అనుచరులతో మండల తాసిల్దార్ రాజకుమార్ ను తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఛాంబర్ లో శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని కోరాడు. కార్యక్రమంలో పెంట్లవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పారిశుద్ధ్య కార్మికులు వాటర్ బాయ్స్ పెంట్లవెల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పంప్ సిబ్బందికి బోనస్ అందించిన ఎస్పీ సంగ్రామ్ సింగ్



**నాగర్ కర్నూల్ : జనవరి 01ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ పోలీస్ పెట్రోల్ పంప్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ నూతన సంవత్సరం సందర్భంగా కానుకగా 1000-00రూపాయల బోనస్ తో పాటు ప్రతి నెల ఇచ్చేజీతం 14,000 వేల రూపాయలు నుండి 15,000 వేల రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. అనంతరం వారితో కేక్ కట్ చేయించి కుటుంబ ఆర్థిక పరిస్థితి మరియు వారి యొక్క విద్యార్హత తెలుసుకొని భవిష్యత్తులో పోలీస్ శాఖ అండగాఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ జగన్,ఎం.టి.ఓ.ఆర్ఐ రాఘవ రావ్,సిసి బాలరాజ్,పోలీస్ పెట్రోల్ పంప్ ఇంచార్జి గౌస్ పాష పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలను
# నిర్వహించాలి

నాగర్ కర్నూల్ జనవరి 1( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు.నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా కరపత్రాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆవిష్కరించి, ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని, జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాల సందరరేగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతపై విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా ప్రజల్లో చైతన్యంతీసుకురావాలని సూచించారు. రవాణా శాఖ సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చనిఅన్నారు.ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదు, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదు, అతివేగం నివారించాలన్నారు.జిల్లాలో ఫిట్నెస్ లేని వాహనాలపై, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే చోదకులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని ఆర్టీవోను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించే విధంగా అధికారులు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు సహా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి చిన్న బాలు, రవాణా అధికారి కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణ అభివృద్ధి ఏకైక లక్ష్యం

- మున్సిపాలిటీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

**అచ్చంపేట డిసెంబర్ 1( ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరచడమే తమ ఏకైక సంకల్పమని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందరరేగా మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ బ ృందంతో కలిసి కేక్ కటచేసి, ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వంశీక ృష? సహకారాలతో ఇటు సంక్షేమం అటు అభివ ృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ఈ సందరరేగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణ అభివ ృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా సమిష్టిగా పట్టణాన్ని అభివ ృద్ధి చేద్దామని కౌన్సిల్ సభ్యులకు కోరారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవానికి అందే విధంగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం క ృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. పట్టణ ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కమిషనర్ డి మురళి, సీనియర్ నాయకులు మేరే శ్రీనివాసులు, కౌన్సిలర్లు తగరం శీను, లావణ్య వెంకటేష్, రమేష్ రావు, అంతటి శివ, మున్సిపల్ ఏఈ రాజా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కృషానది సముద్రంలో యువకుడు గల్లంతు

**కొల్లాపూర్ జనవరి 1 ప్రజా జ్యోతి**
సోమశిల గ్రామంలోని క ృషా? నది తీరమున ఉన్న దట్టమైన అడవులు చుట్టుపక్కల అందాలు సముద్రపులో ఎగిసిపడే అలలు ప్రక ృతి అందాలను వాతావరణాన్ని చూసి తిలకించడానికి నలుగురు స్నేహితులతో కలసి వచ్చిన హైదరాబాద్ యువకుడు అశోక్ వయసు 35 సంవత్సరాలు గురువారం రోజు సాయంత్రం క ృషా?నది నీటిలో ప్రమాదవశాత్తు పడి గల్లంతయ్యాడని స్నేహితుల ద్వారా స్థానికులకు సమాచారం సముద్రంలో పడి గల్లంతయిన ఆశకు జాడ కొరకు సముద్ర తీర ప్రాంతంలోని స్థానిక గ్రామస్తులు గల్లంతైన అశోక్ను వెతకమని గ్రామస్తులకు మొరపెట్టుకున్నారు గ్రామస్తులు స్నేహితులు కలిసి సముద్రంలోకి పడవ తీసుకుని వెళ్లి వెతుకుతున్న స్నేహితులు గ్రామస్తులు గల్లంతయిన అశోకు స్నేహితులు ఆందోళన చెందుతూ సముద్ర తీరాన వెతుకుతున్న ద ృశ్యాలు నూతన సంవత్సరము వేడుకలను జరుపుకోవాలని సోమశిల పర్యట కేంద్రం కాబట్టి చుట్టుపక్కల సముద్రంలో ఉన్న అందమైన ప్రక ృతిని సముద్రపు అలలు తిలకించడానికి నూతన సంవత్సర%శీ% వేడుకలలో ఘనంగా జరుపుకోవాలని వచ్చిన ఆశకు కనుమరుగయ్యారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

### -వెల్లటూర్. గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం బీజేపీ, టీఆర్ఎస్ నాయకులు
### -9, 10వ వార్డుల్లో నీటి ఎద్దడి ప్రజల సమస్యలపై ప్రతిపక్షం గళం



**చిన్నంబావి,జనవరి 1 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్లటూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ, 10వ వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను.తక్షణమే.పరిష్కరించాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు.గ్రామ ప్రజల సమస్యలపై ప్రతిపక్షం ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు ఈ సందరరేగా వారు స్పష్టం చేశారు.ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు పరమళ్ల ప్రకాష్ గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం.అందజేశారు.గ్రామంలో పాత బోరు పూర్తిగా పాడైపోవడంతో ప్రజలు తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమస్యకు శాశ్వత పరిష్కారంగా పాత బోరును డ్రిల్లింగ్ చేపట్టి మినీ వాటర్ ట్యాంక్ నిర్మించి గ్రామ ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ అంశాన్ని గ్రామ సర్పంచ్ ద ృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ.తాగునీరు లేక గ్రామం ప్రజల నెలలుగా సమస్య ఉన్నా అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదని.విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు పరమళ్ల ప్రకాష్ మాట్లాడుతూ. అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జోగు మదిలెట్టి, బండారి వెంకటేష్, బోరెల్లి రవికుమార్, పి. క ృష?య్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు



**మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలతో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుఛరే అందించారు. పార్టీ బలోపేతం, అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఈ సందరరేగా సంక్షిప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్









**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 1 (ప్రజా జ్యోతి)**
నూతన సంవత్సరం-2026 సందరరేగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కానారేన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందరరేగా ఎస్పీ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ... నారాయణపేట పోలీసుశాఖ లో ఎన్నో అనుభవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 2025వ సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరం అనేది కేవలం తేదీ లో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అనుభూతులతో కూడిన జ్ఞాపకం. జిల్లా పోలీసు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు క ృషి చేయాలని తద్వారా తెలంగాణ పోలీస్ కు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గత సంవత్సరం జరిగిన అనుభవాలను నెమరు వేసుకుంటూ అందులో పాఠాలు నేర్చుకుని, పనితీరు మెరుగుపరుచుకుని అదుతేమైన ఫలితాలు సాధించాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గత సంవత్సరం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినందుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లా పోలీసు వైవిధ్య ఫలితమైన విధానాలను అనుసరిస్తూ నేరాలను నియంత్రించడంలో సునీషితమైన ద ృష్టి పనితీరుతో ప్రజల మన్ననలను అందుకోవాలని ఆశిస్తున్నాను. గత సంవత్సరం చాలా వరకు నేరాలు తగ్గాయని నేరస్తులకు శిక్ష పడడం జిల్లా నుండి మంచి రిజాల్ట్స్ వచ్చినాయని అందుకు బాగా పనిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ గారు అభినందించారు. రోజురోజుకు పోలీసు శాఖలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్నాయి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవడంలో ముందుండే పోలీస్ శాఖ ఈ సంవత్సరం కూడా మరిన్ని శక్తి సామర్థ్యాలను మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ %వీణ% రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, సైదులు,%=×% లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు, %ణూ% సూపర్డంట్ శంకర్ లాల్, స్టాఫ్, %ాదీ% స్టాఫ్, %ణజ=దీ% స్టాఫ్, ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, ఐటీ కోర్ టీమ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రజా సేవలకు కట్టుబడి పని చేయాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఆర్డీవో నవీన్ ఆధ్వర్యంలో అధికారులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుఛరే అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే విషయంలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని సమన్వయంతో పనిచేయడం ద్వారా మాత్రమే నిజమైన అభివ ృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అధికారులు బాధ్యతాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.తదుపరి మాట్లాడిన ఆర్డీవో నవీన్, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో ప్రభుత్వ కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి క ృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక పరిపాలన అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు బి. శ్రీనివాసులు, ఘన్సీరాం, నయాబ్ తహసీల్దార్లు దేవేందర్, శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ఐ సుదర్శన్, సర్వేయర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సెలెక్షన్ గ్రేడ్ కు పదోన్నతి పొందిన జోగులాంబ గద్వాల ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల జనవరి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి,జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీనివాసరావుకి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్‌కు పదోన్నతి లభించింది.ఈ పదోన్నతి గురువారం అనగా 01-01-2026 నుండి అమలులోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ సందరరేగా గురువారం నుంచే జిల్లా ఎస్పీ సెలక్షన్ గ్రేడ్ హోదాలో విధులు నిర్వహిస్తారు.ఈ సందరరేగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల్ డిఎస్పీ వై.మొగులయ్య,ఏఆర్ డిఎస్పీ నరేందర్ రావు,ఏవో సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకట్,హరీష్,గద్వాల్%--%అల్లంపూర్%--%శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను,రవిబాబు,టాటా బాబు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవి,భరోసా ఎస్సై తారక,ఐటీ సెల్,సైబర్,డిసిఆర్బి,స్పెషల్ బ్రాంచ్, క్లూస్ టీం తదితర విభాగాల అధికారులు,సిబ్బంది,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## భక్తిశ్రద్ధలతో కిటకిటలాడిన బుద్దారం గండి ఆలయం

**గోపాల్ పేట, జనవరి 1 (ప్రజా జ్యోతి):**
గోపాలపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. వనపర్తి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయానికి గురువారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు శివాలయానికి కూడా భక్తుల రాకపోకలు కొనసాగాయి. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లలో భక్తులు బారులు తీరారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు నిర్వహించుకున్నారని ఆలయ ఈవో శర్మ, నాగేష్ తెలిపారు.



## బీజేపీ నాయకులు ప్రజాసేవ చేయడం చేతకాక

# అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారు

**-ఊసరవెల్లి నాయకులు మీరు.**
**-ప్రజలకు వైద్య సేవలు అందించాలా వద్దు..**
**-అభివృద్ధి అడ్డుకుంటే ప్రజలే గుణపాఠం చెపుతారు**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 1 (ప్రజా జ్యోతి)**
ప్రజలకు సేవ చేయడం చేతకాని బీజేపీ నాయకులు,సేవా భావంతో ప్రజల్లో నిలిచిన మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిపై చవకబారు ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండిపడ్డారు.ఏ పదవి లేకున్నా గత 20 ఏళ్లుగా సొంత నిధులతో కోట్ల రూపాయలతో ఈ ప్రాంత అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం కోసం విద్యా,వైద్యం, బడి, గుడి,మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తూ ఎన్నో అభివ ృద్ధి పనులు చేస్తూ, వెనుకబడిన ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాల్లో,అండగా నిలిచిన వ్యక్తిపై ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేయడం బీజేపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.ఈ ప్రాంతానికి సాగునీరు కావాలని ఎన్నో ఏళ్ల నుండి అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా పోరాటం చేస్తే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అధికారం లోకి రాగానే జీవో 69 అమలు చేస్తూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు సాధనలో శివకుమార్ రెడ్డి ప్రధాన పాత్ర వహించడమే కాకుండా,భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం ఆందోళన చేస్తే ప్రతిపక్ష నాయకులుగా రైతులను రెచ్చగొట్టి అన్యాయ అయ్యేలా చేస్తే అదే శివకుమార్ రెడ్డి భూములు కోల్పోయిన రైతుల ఆవేదను కన్నీటి ని అర్థం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఒప్పించి మారి రైతులు కోరిన విధంగా చరిత్ర లో ఎక్కడ జరగకుండా ఎకరాకు 20 లక్షల రూపాయలను మంజూరు చేయించిన ఘనత శివకుమార్ రెడ్డి ది అన్నారు.
బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆసుపత్రిని ఊరికి దూరంగా తరలించినప్పుడు నోరు విప్పని బీజేపీ నాయకులు,నేడు మున్సిపల్ ఎన్నికలు దగ్గరపడగానే ఆసుపత్రిని అడ్డం పెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించేలా దొంగ రాజకీయం చేస్తున్నారన్నారు.కాలం చెల్లిన నాయకుడు తమ్ముడిని మున్సిపల్ చైర్మన్ చేయడానికే కుంభం.శివకుమార్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారన్నారు.
ప్రజల విజ్ఞప్తితో ఎమ్మెల్యే డా.చిట్టెం.పరి?క రెడ్డి జనవరి 1న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పాత ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని,అత్యవసర వైద్య సేవలు,ఉచిత పరీక్షలు,మందులు, అంబులెన్స్ సౌకర్యం కల్పించారని తెలిపారు.జిల్లా ఆసుపత్రి లో నీళ్లు లేక రోగులు అవస్థలు పడుతుంటే ఆసుపత్రి లో మెరుగైన వసతులు కల్పించాలనే



ఉద్దేశ్యం తో నే సామాజిక సేవకుడిగా సమీక్షా జరిపి సొంత నిధులతో బోర్ వేయించడం జరిగిందన్నారు. కుంభం.శివకుమార్ రెడ్డి పై విమర్శలు చేసే నాయకులు సొంతంగా ప్రజలకు ఒక్కరూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో మీ చీకటి దోస్తులతో కలసి నారాయణపేట అభివ ృద్ధి పేరుతో దోచుకున్న విషయం పట్టణ ప్రజలకు తెలుసన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పరి?క రెడ్డి సారథ్యంలో ప్రజలకు అనేక సంక్షేమపథకాలు అందించడమే కాకుండా పేట నియోజకవర్గంలో విద్యా,వైద్యం,కోసం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించమే కాకుండా,గత పాలన లో పట్టణంలో సుందరీ కరణ పేరుతో అధికార పార్టీ అవినీతి చేస్తే నోరు ఎత్త కుండా వారికి అండగా నిలిస్తే, మా ఎమ్మెల్యే గారు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేయాలనే సంకల్పం తో మున్సిపాలిటీలో సిసి రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున సుమారుగా 17 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించుకొని రావడమే కాకుండా పార్టీలకు అతీతంగా బిజెపి వార్డ్ లకు సైతం అన్ని వార్డ్ లకు సమానంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పాలనను మెచ్చిన ప్రజలు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో భయపడిన బీజేపీ%--%బీఆర్ఎస్ పార్టీతో పాయికారీ ఒప్పందాలకు దిగుతున్నాయని ఆరోపించారు.ఎన్ని కుట్రలు చేసినా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘోర పరాజయం తప్పదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో పేట మున్సిపాలిటీని హస్తగతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సుధాకర్, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ సరా ఫ్. నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, మాజీ ఎంపిటిసి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లిఖి రఘు,పోలేమోని క ృష?,వెంకు గౌడ్,యూసఫ్ తాజ్,పళ్ళ అనిల్, జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 86 మంది వాహనదారులు

**- అర్ధరాత్రి తర్వాత క్షేత్రస్థాయిలో విధుల తనిఖీ**
**- అప్రమత్తంగా పని చేయాలని**
**సూచించిన జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రతను ద ృష్టిలో ఉంచుకొని మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా విస్త ృత స్థాయిలో డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, మొత్తం 86 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ట్రాఫిక్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి, న్యాయస్థానాలకు హాజరుపరచే చర్యలు చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. అర్ధరాత్రి అనంతరం క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీలు



నిర్వహించిన ఎస్పీ డి. జానకి, విధుల్లో అప్రమత్తత, క్రమశిక్షణతో పాటు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పు అని హెచ్చరించిన ఆమె, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ భద్రతాయుతంగా ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర సందర్భంగా సర్పంచ్‌కు సన్మానం

**ప్రజా జ్యోతి, క ృష్ణ (జనవరి 01)**
క ృష్ణమండలం ఖాన్ దొడ్డి గ్రామంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ సంగోళ్ళ వెంకటేష్, ఉపసర్పంచ్ దుకాణం శ్రీనివాస్ లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిపిఎం పార్టీ నారాయణ పేట్ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పని చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సగరం రమేష్, గొల్ల నరేష్, బాల్దాస్ శ్రీనివాస్, తంగిడి అనిల్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల సంక్షేమం పట్ల సమష్టి బాధ్యత అవసరం

**- పండ్లు, నోట్‌బుక్స్, బ్లాంకెట్ల పంపిణీ**
**- బాలసదనం, సన్నిధి ఆశ్రమం, దివ్యాంగ పిల్లలతో నూతన సంవత్సరం వేడుకల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**





**మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలసదనం, రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమం, బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ పిల్లలతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం బాలసదనాన్ని సందర్శించిన ఆయన చిన్నారులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారికి పండ్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొంటూ, బాలల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వారి కలలు నెరవేరేలా క ృషి చేయాలని పిల్లలను ప్రోత్సహించారు. తదుపరి రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా రెడ్‌క్రాస్ తరఫున బాల-బాలికలకు నోట్‌బుక్స్, పండ్లు, బ్లాంకెట్లు పంపిణీ చేశారు.ఆ తరువాత బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడ కూడా కేక్ కట్ చేసి పిల్లలతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో రెడ్‌క్రాస్ ప్రతినిధి నటరాజ్ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంచందర్‌కు ఘన నివాళి

**పూలమాలలు వేసిన సర్పంచ్ రఘుపతిరావు**



**కొల్లాపూర్ జనవరి 1 ప్రజా జ్యోతి**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాచుపల్లి రాంచందర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కుడికిళ్ల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు.కొల్లాపూర్ మండల్ కుడికిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాచుపల్లి రామచందర్ బుధవారం రోజు ఉదయం 9 గంటల సమయంలో హాట్ స్టాక్ తో మరణించారు విషయం తెలుసుకున్న కుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు తన ప్రాగడ సానుభూతిని తెలియజేశారు ఆయనతోపాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రంలాంటి వారు**
**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**
**ఆరు గ్యారెంటీలను ప్రజలకు అమలు చేయాలి**

**కొల్లాపూర్ జనవరి 1 ప్రజా జ్యోతి**

బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ డీలు రిటైర్మెంట్ బెనిఫిట్స్కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని పెంట్లవెల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రింట్ మీడియా సమక్షంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ మండలం నాయకులు సురేంద్ర గౌడ్ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని అన్నారు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బినిఫిట్స్ అందక మండలాలలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని చేశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కరారు వారిపట్ల కనికరం చూపించలేదు ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ అన్నారు కానీ ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు.ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్లో ఉన్నాయి కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39 మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సురేందర్ గౌడ్ గుర్తుచేశారు అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యోగుల తరపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు అంతేకాక ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వివరించారు బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని తెలిపారు అదేవిధంగా సీపీఎస్ పెన్షన్ స్కీమ్ను ఓపీఎస్గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఎప్పటిలోగా ఓల్డ్పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సురేందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ ఉద్యోగుల తరపున అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని సీపీఎస్ కట్టకుండా ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వివరించారు ఇప్పటికైనా దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని ఓపీఎస్ను త్వరగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు.



# ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- **భద్రతకు కట్టుబాటే నిజమైన బాధ్యత**
- **కలెక్టరేట్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ**
- **రోడ్డు భద్రతపై అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పిలుపు**

**మహబూబ్నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న పురుషులు, మహిళా సిబ్బందికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ను తప్పనిసరిగా వినియోగించాలని పిలుపునిచ్చారు. శరీరంలోని ఇతర గాయాలు చికిత్సతో మానిపోవచ్చని, అయితే తలకు గాయం అయితే ప్రాణాపాయం ఏర్పడి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని తెలిపారు. తన కుటుంబంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సన్నిహితుడిని కోల్పోయిన బాధను గుర్తుచేసుకుంటూ, ఇలాంటి విషాదం మరెవరికి రాకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. "ప్రొద్దున్నే మనలను చిరునవ్వుతో సాగనంపే కుటుంబ సభ్యులు, సాయంత్రం మనం సురక్షితంగా తిరిగి చేరాలని ఎదురుచూస్తారు. అందుకు హెల్మెట్ ధరించడం మన బాధ్యత" అని మధుసూదన్ నాయక్ అన్నారు. రోడ్డు భద్రత పట్ల బాధ్యతగా, తన సొంత ఖర్చుతో కలెక్టరేట్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. అదనపు



హెల్మెట్లు ఎ.ఓ కార్యాలయంలో ఉంచినట్లు పేర్కొంటూ, ఒకవేళ హెల్మెట్ మర్చిపోయి వచ్చిన వారు సాయంత్రం అక్కడి నుండి తీసుకొని భద్రంగా ఇంటికి వెళ్లి, మరుసటి రోజు తిరిగి అందజేయాలని సూచించారు. కలెక్టరేట్ సిబ్బంది ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, రోడ్డు భద్రతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఈ. నవీన్ తో పాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 01 (ప్రజా జ్యోతి):**
మఖ్తల్ మండలం గుడిగండ్లగ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు,మొత్తం 3000 జీవాలకు తాగించారు. రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గొర్రెలు మరియు మేకలలో నట్టల వితరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో పశు వైద్యాధికారులు ఆంజనేయులు సమక్షంలో నిర్వహించిన నట్టాల వితరణ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని నట్టల వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గొర్రెల కాపర్లు జీవాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటికి అవసరమైన సమయంలో మందులు వేయాలని, లేదంటే నష్టపోతారని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ బాలక ృష?,వై.చంద్రకాంత్,భరత సింహారెడ్డి,కురువ రమేష్,కోసూరు రాజు పశు వైద్యాధి ఆంజనేయులు,సుదర్శన్ రెడ్డి, సిపి తిరుపతయ్య గొర్రెల కాపర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెఘారెడ్డి ఆర్థిక సహాయం

**రేవల్లి, జనవరి 1 (ప్రజా జ్యోతి ):**
వనపర్తి జిల్లా రేవల్లి మండలం కేశంపేట గ్రామానికి చెందిన కింకిర్ల చిన్న పుల్లయ్య మ ృతి చెందగా, విషయం గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ ద ృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన సర్పంచ్, వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మెఘారెడ్డి అభయహస్తంతో మ ృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు.
ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, నాగశేషయ్య యాదవ్, బంకల పెద్ద వెంకటయ్య, బంకల రామస్వామి, కోడిగంటి దామోదర్ పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలు

**నాగర్ కర్నూల్ : జనవరి 01ప్రజా జ్యోతి**

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్య నూతన సంవత్సరం వేడుకల్లో వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో రమేష్ కుమార్ అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాకేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో తల్లిదండ్రులు లేని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం వేడుకలకు డీఈవో రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిఅనంతరం మాట్లాడుతూ,అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బందివిద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూ,ఆత్మీయతతో ప్రోత్సాహం అందించాలని అన్నారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,సమాజంతో అనుబంధ భావన పెంపొందించే లక్ష్యంతో ఉపాధ్యాయులు నిరంతరం క ృషి చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని,వారి మానసిక స్థైర్యాన్ని పెంచడంతో పాటు సమగ్రవిద్యాభివ ృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.గతంలో విద్యార్థుల కోసం నిర్వహించిన సాంస్క ృతిక,క్రీడా కార్యక్రమాలను డిఇఓ గుర్తు చేశారు.విద్యార్థులు ఎలాంటి ఆత్మస్థైర్యలోపానికి లోనుకాకుండా మంచి చదువు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి షరూద్దీన్,పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.







# పీఆర్టియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన డిఈఓ

**నాగర్ కర్నూల్ : జనవరి 01ప్రజా జ్యోతి**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింతగా బలోపేతం చేయడానికి ఉపాధ్యాయ సంఘాలు ద ృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పీఆర్టీయూ తెలంగాణ 2026 వ,సంవత్సర క్యాలెండర్‌ను డిఇఓ కార్యాలయంలో విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందరరేగా డిఇఓ రమేష్ కుమార్ కు సంఘ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరండి.ఇ.ఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింతగా బలోపేతం చేయడం ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యమని,ఉపాధ్యాయులు తమ విద్యా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని,అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రస్తుత అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేసి,చదవడం,వ్రాయడం,గణితం వంటి ప్రాథమిక నైపుణ్యాల బలోపేతానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుందని,అవసరమైనచోట అదనపు బోధన,పునశ్చరణ తరగతులు నిర్వహించి,విద్యార్థుల అభ్యాస లోటును పూరించాల్సిందిగా సూచిస్తూ,విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతులు,క్రియాశీలక అభ్యాస విధానాలను అమలుచేస్తూ అందుబాటులోఉన్న



డిజిటల్,బోధన సాధనాలను సమర్థవంతంగా వినియోగించి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లాలో ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలను గతంలో కంటే మెరుగైన స్థితిలో ఉండాలన్నారు.పీఆర్టియు తెలంగాణ ప్రధానకార్యదర్శి సాయి రెడ్డి,అసోసియేషన్‌రాష్ట్ర అధ్యక్షులు నందకిషోర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి,ప్రధాన కార్యదర్శి శారద, జయపాల్ రెడ్డి,శేఖర్,శివకుమార్,సాంబయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చౌరస్తాలో హైమాస్ లైట్లను ప్రారంభించిన యెన్నం



**మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అత్యాధునిక హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. నగరాన్ని సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

రాత్రి వేళల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ఈ ప్రాంతంలో తగిన వెలుతురు లేకపోవడం వల్ల గతంలో ప్రమాదాలు, భద్రతా సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. ఆ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు అన్నారు. దీని ద్వారా వాహనదారులకు మార్గదర్శకత, పాదచారులకు భద్రత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. మహబూబ్‌నగర్‌ను ఆధునిక పట్టణంగా అభివ ృద్ధి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యమని, మౌలిక వసతుల విస్తరణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్‌టీయూసీ నాయకుడు రాములు యాదవ్, అజ్మత్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, అంజద్, ప్రశాంత్, షేక్ ఉమర్, శ్రీనివాస్ యాదవ్, ఎం. ప్రవీణ్ కుమార్, చిన్ మానిక్, చిన్న రాజు, ఇసా అమోధి, ఇబ్రహీం ఖాద్రీ, రవి పులిజాల తదితరులు పాల్గొన్నారు.

# పాండును పరామర్శించిన బీర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్

**మునిపల్లి జనవరి 1 (ప్రజాజ్యోతి):-**

మునిపల్లి మండలం మల్లికార్జునపల్లిగ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాండు పై రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాత విషయాలు మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా దిడిగే వెంకటేశం వారి బావమరుదులు వారి కొడుకు %ూవీజ% డైరెక్టర్ మహేష్ తదితరులు ఇనుప రాడు తీసుకొని పాండు తలపై కొట్టడంతో తల పగిలి రక్త ప్రవసమై ఆరు కుట్లు వేయడం జరిగిందినీ విషయం తెలుసుకుని మండల పార్టీ

ఉపాధ్యక్షులు గడ్డం భాస్కర్ మైనారిటీ మండల పార్టీఅధ్యక్షులు మౌలానా తో కలిసి వెళ్లి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు పాండును పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ ఈ సందరరేగా వారు మాట్లాడుతూపార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని వారు అన్నారు దాడికి కారణమైన వారిపై విచారణ జరిపి హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఈ సందరరేగా పోలీసు అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు సమాజంలో భౌతిక దాడులు సరైన పద్ధతి కాదని ఇలాంటివి మరోసారి పునరావ ృతమైతే చూస్తూ ఊరుకోమని ఈ



సందరరేగా వారు అన్నారు కార్యక్రమంలో దిడిగే విషు? కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి రత్నగిరి కాలనిలో నూతన సంవత్సరం,క్రిస్మస్ వేడుకలు

**-నూతన సంవత్సర వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్**



**చిన్నంబావి జనవరి 1 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం, గ్రామం రత్నగిరి కాలనీ లో నూతన సంవత్సరం మరియు క్రిస్మస్ పండుగల సందరరేగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుపుల రంజీత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాస్టర్ యాకోబు ఆహ్వానం మేరకు రత్నగిరి కాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందరరేగా మాట్లాడిన మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమాజ హితానికి తోడ్పడే విధంగా జీవించాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం పండుగలు సమాజంలో శాంతి, సౌభ్రాత ృత్వం, మానవత్వం పెంపొందించే పండుగలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలో ఎన్నికైన ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మునిస్వామి, వై. స్వామి, రామక ృష?, చెల్లె పాడు యస్. బాబు, వేణు, మధు, వంశీ, కిరణ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఎంబి చర్చి పాస్టర్ కేవీ పురుషోత్తం మృతి

**నాగర్ కర్నూల్ :01 జనవరి ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎం.బి చర్చిపాస్టర్ కే.వి పురుషోత్తం (76) గురువారం ఉదయం మరణించినట్లు కుటుంబ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూల్ ఎంబి చర్చి పాస్టర్‌గా సేవలందించిన పురుషోత్తం ట్రెజరర్‌గా బాధ్యతలు నిర్వహించి ఎంబీ ప్రాపర్టీ డైరెక్టర్‌గా కీలకపాత్ర పోషించి ఫీల్డ్ చైర్మన్‌గా పనిచేశారు. వ ృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడైన ఆయన విద్యా రంగంలో అనేక సంవత్సరాలు సేవలను అందించారు.ఎంబీ చర్చి అభివ ృద్ధికి విశేష క ృషి చేయడంతో క్రిస్టియన్ సంఘనాయకు సంతాపం సంతాపం ప్రకటించారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు మిషన్ కాంపౌండ్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జనవరి 01ప్రజా జ్యోతి**

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేడాక్టర్. రాజేష్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి 2026నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణ ప్రజలకు జీవీకే వాహన అత్యవసర సేవల సంస్థ రాష్ట్ర అధిపతి సుధాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**చిన్నంబావి, జనవరి 1 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జీవీకే వాహన అత్యవసర సేవల సంస్థ రాష్ట్ర అధిపతి సుధాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా జీవీకే వాహన అత్యవసర సేవల సంస్థ 24 గంటల పాటు నిరంతరంగా సేవలు అందిస్తున్నదని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 108 అంబులెన్స్ సేవలను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా, వనపర్తి జిల్లా మేనేజర్ మెహబూబ్ కూడా రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ అంబులెన్స్ సేవలను మరింత సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు.అత్యవసర సమయాల్లో 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

